PlanetRead

Literacy for a Billion

Movie: Tiger
Year: 1979

Song: Yetalli Kanndiro Neetugada
Lyricist: C Narayana Reddy

ఏతల్లి కన్నదిరో
నీటుగాడ
ఏపిల్లకున్నదిరో నీతో జోడ

నీ నీడవుంటే హ
మేడ కడతా
నువు తోడువుంటే హ
జోడు వుంటా

ఏతల్లి కన్నదిరో
నీటుగాడ
ఏపిల్లకున్నదిరో నీతో జోడ

నీ నీడవుంటే
మేడ కడతా
నువు తోడువుంటే
జోడు వుంటా

ఒంటిగుంటే ఒంటిగంట
కొడుతుందయ్యో
అంటుకుంటే
కొంపలంటుకుంటైరయ్యో

ఒంటిగుంటే ఒంటిగంట
కొడుతుందయ్యో
అంటుకుంటే
కొంపలంటుకుంటైరయ్యో

నా యీడు చూశా
నీతోడు చూశా
నా యీడు చూశా

నీతోడు చూశా
అహ మల్లే పూలా మంచమేసి
యెన్నెలంత పక్కేశా

యేలా యేలా యేలకుంటే
నీకు నాకు ఇంతేరోయ్

ఓయబ్బో

ఏతల్లి కన్నదిరో
నీటుగాడ
ఏపిల్లకున్నదిరో నీతో జోడ

నీ నీడవుంటే హహహా
మేడ కడతా
నువు తోడువుంటే
జోడు వుంటా

నీ ఫోజు చూస్తే
మోజు నాలో పెరుగుతున్నదీ

నువు సైగ చేస్తే
సన్నజాజి తెల్లబోయిందీ

నీ ఫోజు చూస్తే
మోజు నాలో పెరుగుతున్నదీ

నువు సైగ చేస్తే
సన్నజాజి తెల్లబోయిందీ

రాతిరంత చూశా

రాదారి చూశా

రాతిరంత చూశా
ఆ రాదారి చూశా

హోయ్ అందమంత పందిరేసి
అందకుండా వచ్చేస్తా

యేలా యేలా యేలకుంటే

నీకు నాకు ఇంతేరోయ్
ఏతల్లి కన్నదిరో
నీటుగాడ
ఏపిల్లకున్నదిరో నీతో జోడ

నీ నీడవుంటే హా
మేడ కడతా
నువు తోడువుంటే
జోడు వుంటా

*Disclaimer: PlanetRead does not own these lyrics and is not using them for any commercial purpose. For over 20 years, PlanetRead has been subtitling Bollywood songs for mass literacy. These lyrics are being offered as part of PlanetRead's literacy development initiative.*

*PlanetRead is a tax-exempt, not-for-profit: 501(c) (3) in the United States and 80(G) in India.*